మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

4 పేజీలు

మంగళవారం 14, జనవరి 2025

నారావారిపల్లెకి అభివృద్ధి పనులతో హారం

కని విని ఎరుగని అభివృద్ధి పనులకు శిలాఫలకాలు ఆవిష్కరణ

యస్సీ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఎలక్ట్రిక్ ఆటోల పంపిణీ

నాణ్యమైన విద్యుత్ పంపిణీకి ఇండోర్ మినీ విద్యుత్ సబ్ స్టేషన్

3 లో

శ్రీవారి పరకామణిలో బంగారం చోరీకి ప్రయత్నించిన వ్యక్తి అరెస్ట్

100 గ్రాముల బంగారం బిస్కెట్ చోరీకి ప్రయత్నం

నిందితుడిని అరెస్టు చేసి గతంలో దోంగలించిన సోత్తుతో సహ స్వాధీనం చేసుకున్న పోలీసులు

స్వాధీనం చేసుకున్న వస్తువుల విలువ సుమారు రూ, 46,00,000 లక్షలు

కేసులో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన పోలీసులను అభినందించిన తిరుమల అదనపు ఎస్పీ మరియు డీఎస్పీ

2 లో



వరుసగా3వసారి వైసిపి ఇందుకూరుపేట

మండల అధ్యక్షులుగా మావులూరు ఎంపిక

హర్షం వ్యక్తం చేసిన పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు అభిమానులు మావులూరుకు ఘన సన్మానం

ఇందుకూరుపేట, జనవరి 13,మనం న్యూస్: మావులూరు శ్రీనివాసులు రెడ్డి దాతృత్వానికి, మంచికి, నిదర్శనంగా మరో పేరుగా చెప్పవచ్చును సున్నిత మనస్తత్వం ఎదుటివారికి సహాయం చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్న గొప్ప వ్యక్తి మావులూరు అని చెప్పకనే చెప్పవచ్చును . వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి ఇప్పటివరకు ఇకపై కూడా వైఎస్ఆర్సిపి లో ఆయనకు ఒక స్థానం ఉందని అభిమానులు నాయకులు కార్యకర్తలు చెప్తున్నారు వరుసగా మూడవసారి ఇందుకూరుపేట మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షునిగా ఎంపికవడం వట్ల మండలంలోని పలు గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు మావులూరు శ్రీనివాసులు రెడ్డిని సోమవారం ఘనంగా సన్మానించారు. గంగపట్నం గ్రామంలో జరిగిన మావులూరు అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్న తో పాటు వెళ్లి జగన్మోహన్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మావులూరు

ఇందుకూరుపేట, జనవరి 13,మనం న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడలో ఇటీవల నిర్వహించిన నెల్లూరు జిల్లా నాయకుల సమీక్ష సమావేశంలో వైసిపి మండల కన్వీనర్ మామూలు శ్రీనివాసులు రెడ్డి, మాజీ మంత్రి ,వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డిలు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కలిసి ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన సేవలందించేందుకు సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటున్నాం

టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు.

టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు శ్రీవారి భక్తులందరికీ మకర సంక్రాంతి శుభాకాంక్షలు

తిరుమల,జనవరి13,మనం న్యూస్:తిరుమల శ్రీవారి భక్తులకు మరింత మెరుగైన, పటిష్టమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటున్నామని టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవన్ లో సోమవారం టిటిడి ఈవో, టిటిడి అదనపు ఈవోలతో కలసి టిటిడి ఛైర్మెన్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా టిటిడి ఛైర్మెన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ శ్రీవారి భక్తులకు పాదర్శకంగా సేవలు అందించేందుకు పాలక మండలిలో సమిష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పాలకమండలి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడంలో కొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్యం అవుతుండవచ్చనేమో కాని, ఆలస్యం అవుతోందని తొందరపడి అసత్య ప్రచారం చేయవద్దని మీడియాను విజ్ఞప్తి చేశారు. తిరుమల విషయంలో ఒకటికి రెండు సార్లు పరిశీలించి, సంబంధిత వ్యక్తుల నుంచి వాస్తవ సమాచారాన్ని తెలుసుకుని వార్తలు రాయాలని సూచించారు. ఒకరిద్దరు మీడియా, సోషల్ మీడియాలో టిటిడి ఛైర్మెన్ కు, ఈవో శ్యామల రావుకు మనస్పర్థలు ఉన్నాయంటూ వార్తలు రాయడం సరికాదన్నారు.

వైకుంఠ ఏకాదశికి శ్రీవారి భక్తులకు మెరుగైన సేవలు అందించామన్నారు. విద్యుత్ కాంతులు, పుష్పాలంకరణలు, క్యూలైన్లు, శ్రీవారి దర్శనం, అన్న ప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలలో మరింత నాణ్యతగా అందించామన్నారు. తిరుపతిలో జరిగిన తోపులాట సంఘటన జరగడం సీఎం నారా చంద్రబాబు నాయుడు, తమను, దేశాన్ని, ప్రపంచాన్ని భాధించిందన్నారు. ఈ సంఘటనలో మృతి చెందిన కుటుంబాలకు , తీవ్రంగా గాయపడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే 31 మందికి పరిహారం అందించామని, మరో 20 మందికి రెండు మూడు రోజుల్లో పరిహారం అందిస్తామన్నారు. చిన్న పొరపాట్లు చేయకుండా చాలా ముందు జాగ్రత్తతో సేవలు అందిస్తున్నామన్నారు.

సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయవద్దని వినతి: ఈవో జె. శ్యామల రావు

టిటిడికి సంబంధించి సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేయవద్దని టిటిడి ఈవో జె. శ్యామలరావు విన్నవించారు. కొన్ని మీడియా సంస్థలు, సోషల్ మీడియా చేస్తున్న అసత్య వార్తలను నమ్మవద్దని సూచించారు. టిటిడిలో పాలక మండలిలో చర్చించి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడం తమ బాధ్యతన్నారు. టిటిడి ఛైర్మెన్ , ఈవో మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవు, సమన్వయ లోపం అసలు లేదన్నారు. టిటిడి ఛైర్మెన్ ను నేను ఏకవచంతో మాట్లాడినట్లు వచ్చిన వార్తలు నిజం కాదన్నారు. సాధారణ భక్తులకు పెద్ద పీట వేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించిన సూచన మేరకు అమలు చేస్తున్నామన్నారు. గత 6 నెలల కాలంలో భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదాలు, నెయ్యి సేకరణ, వసతి తదితర సేవలు అందిస్తున్నామన్నారు. టిటిడిలో దళారి వ్యవస్థను పూర్తిగా కట్టడి చేస్తున్నామని, ఆన్ లైన్ లో మోసాలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా టిటిడి విజిలెన్స్ విభాగం గుర్తించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. టిటిడిలో విజన్ డాక్యుమెంట్ ప్రకారం మాస్టర్ ప్లాన్ ను అమలు చేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన సందర్భాలలో వివిధ రంగాల నిపుణుల సూచనలు, సహకారం తీసుకోవడం గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతోందన్నారు.

ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు టిటిడి ఈవో మాట్లాడుతూ, తిరుమలలో భక్తులకు శ్రీవారి దర్శనం, క్యూలైన్లు, అన్నప్రసాదాలు, కంపార్ట్మెంట్ల నిర్వహణ, వసతి, మరుగుదొడ్ల నిర్వహణ, తదితర అంశాలు పూర్తిగా టిటిడి పరిధిలో ఉంటుందన్నారు, తిరుపతిలో జన రద్దీని ఎలా అదుపు చేయాలి, జన రద్దీ నిర్వహణ, క్యూలైన్ మేనేజ్మెంట్ , భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లు ఎక్కడ ఏర్పాటు చేయాలి, ఎంత ఎత్తులో ఉండాలి, ఎన్ని ఏర్పాటు చేయాలి, వాటి పటిష్టత ఎంత ఉండాలనే అంశాలు పూర్తిగా జిల్లా మేజిస్ట్రేట్ , జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ఉంటుందన్నారు. వారి సూచనల మేరకు టిటిడి ఏర్పాట్లు చేసిందన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సమన్వయం చేసుకుని, వారి సూచనల మేరకు టోకెన్లు జారీ చేస్తామన్నారు. ఎక్కడైనా జన రద్దీని పూర్తిగా అదుపు చేయాల్సిన బాధ్యత జిల్లా ఎస్పీ చేతిలో ఉంటుందన్నారు. భక్తుల తోపులాట అంశంపై జ్యూడిషియల్ ఎంక్వైరీ జరుగుతోందని, న్యాయ విచారణలో పూర్తి విషయాలు వెల్లడవుతాయన్నారు.

ప్రతి భక్తుడికి నాణ్యమైన సేవలు - టిటిడి అడిషనల్ ఈవో

తిరుమలలో ప్రతి భక్తుడికి నాణ్యమైన సేవలు అందించేందుకు గత ఆరు నెలలుగా అనేక సంస్కరణలు తీసుకువస్తున్నామని అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. దాతల విభాగాన్ని పూర్తిగా ఆడిట్ చేయించి అర్హులైన దాతలకు సేవలు అందేలా, మధ్యవర్తులను పూర్తిగా నిషేధించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు వసతి ఎవరికి కేయించాలో తెలియని అగమ్య పరిస్థితి నుంచి మరింత పూర్తి పారదర్శకంగా వసతి గదులు కేటాయిస్తున్నామన్నారు. రాబోవు రోజులలో వసతి గదులు కేటాయింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తుల వాట్సాప్ కే పూర్తి సమాచారం, రిజిస్ట్రేషన్ చేసే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల భక్తులు ఎక్కువ సేపు వేచియుండకుండా శ్రీవారి దర్శనం కల్పిస్తున్నామన్నారు. విచక్షణ కోటాను , మానవ జోక్యాలను తగ్గించి భక్తులకు త్వరతిగతిన దర్శనం చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా తిరుమల శ్రీవారి దర్శనాన్ని అన్ని తరగతుల వారికి భేషుగ్గా ఏర్పాటు చేశామన్నారు.

అనుపల్లి లో అంగరంగ వైభవంగా పశువుల పండగ.

అనుప్పల్లెలో రంకేసిన కోడె గిత్తలు

కోడెగిగిత్తల జోరు.. యువకుల హుషారు

రామచంద్రపురం: పట్టుకో..... పట్టుకో..... దమ్ముంటే నా కోడె గిత్తలను పట్టుకోండి అంటూ.... తిరుపతి జిల్లా, రామచంద్రాపురం మండలంలోని అనుప్పల్లె గ్రామంలో సోమవారం పరుష పందేలు అంగరంగ వైభవంగా జరిగాయి. సోమవారం సంక్రాంతి పర్వదినాలలో మొదటి రోజైన భోగి పండుగ రోజున రాష్ట్రంలో మొట్టమొదటగా చంద్రగిరి నియోజకవర్గం అనుపల్లి గ్రామంలో నిర్వహించిన పశువుల పండుగతో రాష్ట్ర మొత్తం జల్లికట్టు ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అనుపల్లె గ్రామంలో రంకేసిన కోడిగిత్తలు..... యువకుల జోరుతో జల్లికట్టు జోరుగా సాగింది. గ్రామంలో రైతు కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటున్న కోడెగిత్తలు, ఆవులను రైతులు వాటి కొమ్ములను నున్నగా చెక్కి కొమ్ములకు రంగులు పూసి వాటిని శుభ్రంగా కడిగి పూజించారు. కోడేగిత్తల కొమ్ములకు చెక్క పలకలు, నూతన వస్త్రాలు, వేలాది రూపాయల పారితోషకంగా నగదును కట్టి నా కోడిగిత్తల పౌరషాన్ని చూడండి అంటూ వాటి యజమానులు మీ వల్ల అయితే పట్టుకోండి చూద్దాం అంటూ యువతకు సవాళ్లు విసిరారు. కోడెగిత్తల కొమ్ములకు బంగారు, వెండి ఆభరణాలు , అభిమాన, రాజకీయ, సినీ నటుల ఫోటోలతో కూడిన చెక్క పలకలను కొమ్ములకు కట్టి దొడ్లో నుంచి పందేళ్ళ బరిలోకి దించి, కోడెగిత్తలను డబ్బులు కొడుతూ బెదిరించి పరుగులు చేయించారు. అప్పటికే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన యువత గుంపులు గుంపులుగా చేరి పశువులకు కట్టిన బంగారు వెండి ఆభరణాలు, నగదు, పలకలను చేజికిచ్చేందుకు పోటీపడ్డారు. పశువుల పాక నుండి బరిలోకి దించి కోడెగిత్తలు వెనక డప్పులు వాయిస్తూ వాటిని బెదరకొట్టగా అవి బెదిరి దూకుడుగా పరిగెత్తుతుండగా యువకులు పౌరుషంతో పశువులు, కోడిగిత్తల పట్టుకునేందుకు బీదర్. పరుష పందాలలో పశువులను పట్టుకుని చేజిక్కించుకున్న బహుమతులను ప్రేక్షకులకు చూపిస్తూ నేనే విజేతనం అంటూ యువకులు కేరింతలు వేశారు.. ఈ పోటీలలో కోడెగిత్తలు బెదిరి పరుగుతో ముందుకు వెళ్తున్న వాటిని నిలువరించేందుకు చేసే క్రమంలో చెదురు మదుర సంఘటనలో కొంతమంది యువకులకు స్వల్ప గాయాలయ్యాయి. పరుష పందాలను తిలకించేందుకు విచ్చేసిన జనాలతో అనుపల్లి గ్రామం జనసంద్రమైంది. కోడి గిత్తల కొమ్ములకు పశువుల యజమానులు తమ అభిమాన రాజకీయ నాయకుల ఫోటోలు పార్టీ జెండాలతో చెక్క పలకను విశేషంగా అలంకరించి ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ పరుస పందాలను తిలకించేందుకు దేశ విదేశాల నుండి, తెలంగాణ తమిళనాడు, కర్ణాటక ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చారు. .మందుబాబుల ఆగడాలు చెప్పనలివి కాలేదు. వారి మత్తులో మునిగితేలి సరదాగా గడిపారు. పరుష పందాలకు విచ్చేసిన ప్రేక్షకులకు గ్రామానికి చెందిన తారాసి యశ్వంత్, బొడ్డు మని ప్రసాద్ లు అన్న పానీయాలను 5000 మందికి పంపిణీ చేశారు . ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

స్విమ్స్ మరియు టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ మధ్య

కుదిరిన అవగాహన(యం.ఓ.యు) ఒప్పందం

వారు ప్రచురించ ప్రార్థన

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) తిరుపతి మరియు టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ హాస్పిటల్ (%ూఎ×జజూ=%), తిరుపతి వారు ఎంఓయు ఒప్పందం కుదుర్చుకున్నట్లు స్విమ్స్ రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణా బిట్లా ఆర్ .గారు తెలియజేశారు.

స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా? ఆర్.వి. కుమార్ గారు మరియు స్వీకార్ హాస్పిటల్ (%ూఎ×జజూ=%) తిరువతి మెడికల్ డైరెక్టర్ డా. పి. ప్రశాంత్ మధ్య 13.01.2025వ తేదీన స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయం నందు యం.ఓ.యు జరిగిందని.ఈ యం.ఓ.యు ప్రకారం స్విమ్స్ యొక్క ఇన్సిట్యూషనల్ ఎథిక్స్ కమిటీ మార్గదర్శకత్వంతో స్వీకార్ వద్ద నిర్వహించబడే క్లినికల్ అధ్యయనాలు మరియు పరిశోధనలకు నైతిక ఆమోదం పొందేందుకు అధికారిక సహకారిన్ని ఎర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా, ఈ యం.ఓ.యు కాలపరిమితి రెండేళ్ళు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ యం.యర్రం రెడ్డి గారు పాల్గొన్నారు దయచేసి పత్రికల

శ్రీవారి పరకామణిలో బంగారం చోరీకి ప్రయత్నించిన వ్యక్తి అరెస్ట్

100 గ్రాముల బంగారం బిస్కెట్ చోరీకి ప్రయత్నం

నిందితుడిని అరెస్టు చేసి గతంలో

దోంగలించిన సోత్తుతో సహ స్వాధీనం చేసుకున్న పోలీసులు

స్వాధీనం చేసుకున్న వస్తువుల విలువ సుమారు రూ, 46,00,000 లక్షలు

కేసులో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన పోలీసులను అభినందించిన తిరుమల అదనపు ఎస్పీ మరియు డీఎస్పీ

తిరుమల,జనవరి 13,మనం న్యూస్:శ్రీవారి పరకామణిలో 100 గ్రాముల బంగారం బిస్కెట్ చోరీకి ప్రయత్నించిన నిందితుడిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండుకు పంపిన తిరుమల వన్ టౌన్ పోలీసులు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి

శ్రీవారి భక్తులు శ్రీవారికి చెల్లించిన కానుకలను లెక్కించడం కోసం ఆలయం వెలుపల నూతనంగా ఏర్పాటుచేసిన పరకామణికి హుండీలను తరలిస్తుంటారని. ఈ పరకామణిలో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించడానికి బ్యాంకుల ద్వారా కొంత మంది ప్రైవేటు సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు.

ఇదే క్రమంలో తిరుపతి చెందిన వీరిశెట్టి పెంచలయ్య 40 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి శ్రీవారి పరకామణిలో అగ్రిగోస్ కంపెనీ ద్వారా కాంట్రాక్ట్ ఉద్యోగిగా గత రెండు సంవత్సరాలు నుండి పనిచేస్తున్నాడని, ఇతను గత ఒక సంవత్సరం కాలంగా తాను ఆర్థికంగా తొందరగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో పరకామణిలోని బంగారం భద్రపరిచే గదిలో ఉంచే బంగారు వస్తువులను ఎవరికి తెలియకుండా తీసుకోనివెలుతుండటం గమనించిన అధికారులు అతనిపై నిఘా ఉంచగా శనివారం మధ్యాహ్నం బంగారం భద్రపరిచే గదిలో ఉన్న ఒక 100 గ్రాముల బంగారు బిస్కెట్ ను దొంగలించి దానిని హుండీలను తీసుకుని వెళ్ళు ట్రాలీకి ఉన్న పైపులలో దాచిపెట్టి పరకామణి నుండి బయటికి తీసుకుని వస్తున్న సందర్భంలో ప్రతిరోజు విజిలెన్స్ అధికారులు తనిఖీచేయులాగనే శనివారం రోజు కూడా ఉద్యోగులను తనిఖీచేయు సందర్భంలో పెంచలయ్య వద్ద 100 గ్రాముల బంగారం బిస్కెట్ ను విజిలెన్స్ అధికారులు గుర్తించగా, సదరు పెంచలయ్య పరారైనట్లు, సదరు విషయంగా విజిలెన్స్ సిబ్బంది తిరుమల వన్ టౌన్ పోలీస్ వారికి ఫిర్యాదు చేయగా, ఫిర్యాదు పై తిరుమల వన్ టౌన్ పోలీసు వారు క్రైం నెంబరు 02/2025 %ఖ/ంవఽ 316(5) దీఛీ% గా కేసు నమోదు చేసి సదరు వ్యక్తిని తిరుమల లోని కర్ణాటక అతిథి గృహముల సముదాయం వద్ద అదుపులోకి తీసుకుని విచారించామని గతంలో తాను దోంగలించిన వస్తువులు ఇంటిలో దాచిపెట్టిన వివరాలు తెలపగా అతనిని తన ఇంటికి తీసుకెళ్లి ఇంట్లో సోదాలు చేయగా ఇంటిలో దాచిపెట్టిన 555 గ్రాముల బరువు కలిగిన బంగారు బిస్కెట్లు మరియు ఆభరణాలు కలిపి మొత్తంగా 655 గ్రాములు మరియు 157 గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నామని వాటి మొత్తం విలువ సుమారుగా రూ 46,00,000/-,లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితుడు పెంచలయ్యను తదుపరి చర్యలు నిమిత్తం జ్యూడిషియల్ రిమాండ్ కు పంపించడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన తిరుమల వన్ టౌన్ ఎస్.ఐ లు రమేష్ బాబు, చలపతి, ఎ ఎస్సై నాగరాజు ఇతర పోలీసు సిబ్బందిని తిరుమల అదనపు ఎస్పీ మరియు డీఎస్పీ అభినందించినారు.

నారావారి పల్లెలో ఘనంగా సంక్రాంతి సంబరాలు....

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఆయన సతీమణి శ్రీమతి నారా భువనేశ్వరి గారికి, రాష్ట్ర మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు గారికి

సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు...సంక్రాంతి సంబరాల్లో ఏపీ సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి పాల్గొన్న చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు

మంత్రముగ్ధులను చేసిన బానుజా నృత్యం

తిరుపతి :జనవరి13. ధనుర్మాస పర్వదినాన్ని పురస్కరించుకొని టిటిడి నిర్వహించిన గోదాదేవి కళ్యాణ నృత్య రూపకం ఆద్యాంతం భక్తి పార్వస్యంతో సాగింది. ఈ సందర్భంగా నృత్యనిపుణరాలైన డాక్టర్ ఉషారాణి శిష్యురాలు కుమారి ఎం.భానుజా బృందం ప్రదర్శించిన నృత్యం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. ధనుర్మాస దినాలను పురస్కరించుకొని టీటీడీ ఆల్వార్ దివ్య ప్రబంధా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ప్రతి యోడు డిసెంబర్ 16 నుండి 30 రోజులపాటు అన్నమాచార్య కళామందిరంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీ . ఇందులో భాగంగా సోమవారం నాడు గోదాదేవి కళ్యాణ నృత్య రూపకాన్ని నిర్వహించారు. భానుజా ప్రదర్శించిన హావ భావాలు భక్తుల హర్షద్వానాలను అందుకున్నాయి.

బోగి భాగ్యాలతో అందరికీ భోగి శుభాకాంక్షలు

భోగి వేడుకలలో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం

కుప్పం జనవరి 13 మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించి కంగుంది పంచాయతీలోభోగి భాగ్యాలు అందరి ఇంట వెలుగులు నింపాలని కోరుకుంటూ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం అందరికీ భోగి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంజనేయ దేవస్థానం సమీపంలో ఏర్పాటు చేసిన భోగిమంటల కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంపూర్ణ దన శేఖర్, చొక్క లింగం,యూనిట్ ఇంచార్జి దివాకర్, మరియు శ్రీరామ భజన బృందం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నీ ఘనంగా సన్మానించి లోకేష్ చిత్రపటాన్ని అందిస్తున్న తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, హరిరామ్ రెడ్డి

తిరుచానూరు, జనవరి 13 (మనం న్యూస్) సంక్రాంతి పండుగ సందర్భంగా నారావారిపల్లి కి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ఘనంగా సన్మానించి లోకేష్ చిత్రపటాన్ని అందిస్తున్న తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, చిత్తూరు జిల్లా పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి హరిరామ్ రెడ్డి. రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

జనవరి 15వ తేదీన ఎస్వీ గోశాలలో 'గోపూజ మహోత్సవం'

తిరుపతి(టీటీడి),జనవరి13,మనం న్యూస్: తిరుపతి శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో జనవరి 15వ తేదీ కనుమ పండుగ సందర్భంగా గోపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుండి వేణుగానం ప్రారంభమవుతుంది. 8 నుండి 9 గంటల వరకు తిరుమల శ్రీ వేంకటేశ్వర వేదపాఠశాల విద్యార్థులు వేద పారాయణం చేస్తారు. 8 నుండి 10.30 గంటల వరకు దాస సాహిత్య ప్రాజెక్టు కళాకారులతో భజన, కోలాటాలు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో సంకీర్తన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీ వేణుగోపాలస్వామివారి సన్నిధిలో గోపూజ, వేణుగోపాలస్వామి హారతి, తులసి పూజ, గొబ్బెమ్మ వేడుక, గజపూజ, అశ్వపూజ, వృషభ పూజ నిర్వహించనున్నారు. 11.45 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటల నుండి శ్రీవేణుగోపాలస్వామివారి దర్శనం, ప్రసాదం పంపిణీ చేస్తారు.

గోపూజ మహోత్సవం రోజున గోవులకు బెల్లం, బియ్యం, గ్రాసం భక్తులు స్వయంగా తినిపించే అవకాశాన్ని టీటీడీ కల్పిస్తోంది. ఈ సదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకుని గోమాత, స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరడమైనది.

క్షత్రియ ప్రీమియర్ లీగ్ పోటీలు

క్షత్రియ ప్రీమియర్ లీగ్ పోటీలు రెండవ రోజు. మహిళా జట్టుల త్రోబాల్ పోటీలు ఆ నిర్వహించారు. త్రో బాల్ మహిళలు నాలుగు టీంలు పాల్గొనగా విజయతలుగా. ఒకటో జట్టు బెంగళూరు చాలెంజర్స్. ఎర్ర పల్లి వారియర్స్ రన్నర్స్ గా నిలిచారు. పోటీలో గెలిచిన బెంగళూరు చాలెంజర్స్ కు. పాపిశెట్టిపల్లి లోకేష్ రాజు చేతుల మీదుగా 50వేల రూపాయలు బహుమతి మరియు మెడల్స్ ప్రధానం చేశారు. రెండవ జట్టు రన్నర్స్ కు. రవిరాజు ఎర్ర పల్లి. చేతుల మీదుగా 30,000 నగదు బహుమతి మరియు మెడల్స్ ను. మెడల్స్ ను ఎన్ భాస్కర్ రాజు వారి సతీమణి ప్రముఖ పారిశ్రామికవేత్తలు. బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా. ఎన్ పురుషోత్తం రాజు వీరప్పల్లి. వై శ్రీనివాసరాజు. మరియు ఆర్గనైజింగ్ కమిటీ. ఎస్ పురుషోత్తం రాజు. అనిల్ కే శ్యామరాజు. శ్రీధర్ రాజు గిరిరాజు. సుకుమార్ బాలగోరపల్లి. కేసి నవీన్ బాబు. వెంకటేష్ స్థానా ఇండ్లు. ఎర్ర పల్లి శివశంకర్ రాజు. మనీ పాపిశెట్టిపల్లి. క్రీడాకారులు పాల్గొన్నారు.

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం లో గోదాదేవి గ్రామోత్సవం

కాణిపాకం జనవరి 13 మనం న్యూస్. శ్రీ స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీదేవి భూదేవి సమేత వరదరాజు స్వామి వారి ఆలయం నందు ఈరోజు భోగి సందర్భంగా ఉదయం ఆలయం నందు వైభవంగా గోదాదేవి అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి కాణిపాకం చెందిన ధనంజయ యాదవ్ వారి కుటుంబ సభ్యులు నిర్వహిస్తారు.

శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి వైభవంగా సత్యనారాయణ వ్రతం

కాణిపాకం జనవరి 13 మనం న్యూస్. శ్రీ స్వామివారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీదేవి భూదేవి సమేత వరదరాజు స్వామి వారి ఆలయం నందు ఈరోజు పౌర్ణమి సందర్భంగా స్వామివారికి వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించడం జరిగింది .

సాంప్రదాయబద్ధంగా చండీ హోమం.

చౌడేపల్లి జనవరి 13 మనం న్యూస్: శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో సోమవారం చండీ హోమాన్ని సాంప్రదాయపద్ధంగా నిర్వహించారు పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయంలోని వేదమండపం లో గల అమ్మవారి ఉత్సవ విగ్రహం ముందు వేద పండితులు గోవర్ధన్ శర్మ ఆధ్వర్యంలో చండిహోమాన్ని శాస్త్ర సుప్తంగా నిర్వహించారు పౌర్ణమిన చండీ హోమం చేయడం వల్ల లోక శాంతి జరుగుతుందని పండితులు అంటున్నారు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు

నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు.

చంద్రగిరి, జనవరి 13 మనం న్యూస్ : నారావారిపల్లి లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన స్వగ్రామంలో ప్రతి యేటా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం ఆనవాయుతుగా వస్తున్నది. ఈ నేపథ్యంలో నారావారిపల్లి లో రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి నారా భువనేశ్వరి దంపతులు సంక్రాంతి సంబరాల్లో పాల్గొని ముగ్గులు పోటీలు నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో జరిగింది. మహిళలు ముగ్గుల పోటీలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నారా లోకేష్, నారా బ్రాహ్మణి, నందమూరి వసుంధర, పులి వర్తి నాని, పులివర్తి సుధా రెడ్డి, పులివర్తి వినీల్, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

గ్రామాలలో ఘనంగా సంక్రాంతి భోగి సంబరాలు

శాంతిపురం మండలం జనవరి 13 మనం న్యూస్: సంక్రాంతి సందర్భంగా మొదటి రోజైన భోగి పండుగ ను గ్రామాలలో ప్రజలు సంబరంగా జరుపుకున్నారు. ఉద్యోగరీత్యా పట్టణాల్లో ఉన్న వారు సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో సంబరంగా జరుపుకోవాలని తరలివచ్చి కలిసి మెలిసి ఆనందోత్సవాలతో భోగి పండుగ ను ఉదయాన్నే భోగి మంటలు వేసి పండుగ సంప్రదాయాన్ని మర్చి పోకుండా జరుపుకున్నారు. బోగి మంటలలో పాత వస్తువులను వేసి, గడిచిన గత కాలాన్ని స్వస్తి పలుకుతూ రామన్న కాలానికి స్వాగతం పలుకుతూ సుఖసంతోషాలతో భోగ భాగ్యాలతో సిరిసంపదలతో అందరూ సంతోషంగా ఉండాలని సాంప్రదాయ పద్ధతిలో పండుగ ను జరుపుకున్నారు.

అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా శ్రీ గోదాకల్యాణం

ముగిసిన తిరుప్పావై ప్రవచనాలు

తిరుపతి(టీటీడి),జనవరి13,మనం న్యూస్: పవిత్రమైన ధనుర్మాసం ముగింపు సందర్భంగా తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో సోమవారం ఉదయం శ్రీ గోదా కల్యాణం వైభవంగా జరిగింది. ధనుర్మాసంలో టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా గల 250 కేంద్రాల్లో నెల రోజుల పాటు ప్రముఖ పండితులతో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించారు.

ముందుగా శ్రీ గోదాదేవి(ఆండాళ్), శ్రీరంగనాథస్వామివారి ఉత్సవర్లను వేదికపై కొలువుతీర్చారు. అనంతరం శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టం నిర్వహించారు. వేద పారాయణదారుల వేద పఠనం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గాత్రసంగీతం నడుమ స్వామి, అమ్మవార్ల కల్యాణం వైభవంగా జరిగింది.

అన్నమాచార్య కళామందిరంలో ముగిసిన తిరుప్పావై ప్రవచనాలు టిటిడి ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో డిసెంబరు 16 నుంచి దాదాపు నెల రోజుల పాటు జరిగిన తిరుప్పావై ప్రవచనాలు సోమవారం ముగిశాయి. తిరుపతికి చెందిన ప్రముఖ పండితులు చక్రవర్తి రంగనాథన్ ఇక్కడ తిరుప్పావై ప్రవచనాలు వినిపించారు.

ఈ కార్యక్రమంలో టిటిడి ఎఫ్ఏసిఏఓ బాలాజి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ పురుషోత్తం, ప్రోగ్రాం అసిస్టెంట్ శ్రీమతి కోకిల, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసికోల్లాసం :శివ ప్రసాద్ రెడ్డి

వలసా రెడ్డి సిద్ధరామి రెడ్డి జ్ఞాపకార్థంగా గదులు నిర్మాణాలు

క్రీడాకారులకు రూ.లక్ష బహుమతిగా అందజేత

చిన్నగొట్టిగల్లు జనవరి 13మనం న్యూస్ : క్రీడలు తోనే మానసికోల్లాసం కలుగుతుందని వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం కీర్తిశేషులు మాజీ జడ్పీ చైర్మన్ వలసారెడ్డి సిద్ధరామి రెడ్డి క్రీడా మైదానంలో చిన్నగొట్టిగల్లు యువత క్రికెట్ ఆటలు నిర్వహించారు.ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ యువత క్రీడాస్ఫూర్తి తో రాణించి పేరుప్రఖ్యాతి సంపాదించాలన్నారు. తన తండ్రి వలసారెడ్డి సిద్ధరామి రెడ్డి జ్ఞాపకార్థం గా 2గదులు నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు.క్రీడాకారులను ప్రోత్సహంచేలా యువతకు లక్ష రూపాయలు బహుమతి గా అందించారు.క్రికెట్ వస్తు సామాగ్రిని అందజేసి క్రీడాకారులను ఆయన అభినందించారు.మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నగొట్టిగల్లు ప్రజలకు వలసారెడ్డి సిద్ధరామి రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు.తండ్రి జ్ఞాపకార్థంతో ఆయన తనయుడు వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని కొనియాడారు.శివప్రసాద్ రెడ్డి స్థాపించిన అన్నదాన సత్రాలు, డిగ్రీ కళాశాల భవన నిర్మాణం, వృద్ధాశ్రమ నిర్మాణం,తలకోన లో అన్నదాన క్యాంటీన్ను నిర్మాణం ఇలా ఎన్నెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ నిత్యం సేవలంది స్తున్నారని ప్రశంసలతో ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలును కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మురళి ప్రకాష్ గురు లీల ప్రసాద్ ప్రసన్నకుమార్ కిరణ్ భావజాన్ మోహన నరేంద్ర చిరంజీవి సినిమా నారాయణ రెడ్డి,పొట్టి బావ జాన్ తదితరులు పాల్గొన్నారు.

గడువులోపు త్రైమాసిక పన్నులు చెల్లించండి.

సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణం చేసే యాత్రీకుల వద్ద అధిక చార్జీలు వసూలు చేస్తే చర్యలు ఉంటాయి: జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్

తిరుపతిటౌన్, జనవరి13,మనం న్యూస్:రవాణా సేవలను ఆంధ్ర రాష్ట్ర పోర్టల్ ఈ ప్రగతి నుండి ''వాహన్' పోర్టల్ లోకి మార్చిన తర్వాత చెల్లించవలసిన త్రైమాసిక పన్నులు పూర్తిస్థాయిలో నెల చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే చెల్లించాలని స్థానిక జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలియజేశారు. ఈ విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు ఉత్ప న్నమైనా రవాణా శాఖ కార్యాలయంలో ఆ రోజే సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

సంక్రాంతి పండుగ నేపథ్యంలో వివిధ ప్రదేశాల నుండి తిరుపతికి వచ్చే ప్రైవేట్ బస్సులపై తిరుపతి జిల్లాలోని రేణిగుంట రోడ్డు ఆంజనేయపురం, నాయుడుపేట, మరియు గూడూరులలో వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. తనిఖీలలో ముఖ్యంగా అధిక చార్జీలు వసూలు చేస్తున్న బస్సులపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది . ఇప్పటివరకు జిల్లాలో తనిఖీల్లో ప్రయాణికులనుంచి అధిక చార్జీ వసూలు చేస్తున్న 25 బస్సులను గుర్తించామన్నారు. వీటిపై వాహన తనిఖీ రసీదులు నమోదు చేసి 3 లక్షల రూపాయల జరిమానా విధించారు. ముఖ్యంగా ప్రయాణికుల నుంచి అధిక చార్జీలు వసూలు చేస్తున్న కాంట్రాక్ట్ క్యారేజ్ ట్రావెల్ బస్సులపై ప్రత్యేక నిఘా ఉంచి గుర్తించేందుకు అధికార యంత్రాంగంతో ప్రతిరోజు రెండు బృందాలతో నాలుగు టీములను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తనిఖీలు ఈనెల 19 తారీకు వరకు జరుగుతాయి. ఈ తనిఖీల్లో భాగంగా అధిక చార్జీల వసూలుకు సంబంధిత కేసులే కాకుండా, సరుకు రవాణాపై 8 కేసులు, ప్రయాణికుల జాబితా ప్రదర్శించకపోవడం వంటి కారణాలతో కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ తనిఖీలలో మోటార్ వాహనాల తనిఖీ అధికారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, అతి కనాజ్, మోహన్ కుమార్ ఆంజనేయ ప్రసాద్, స్వర్ణలత పాల్గొన్నారు.

నారావారిపల్లెకి అభివృద్ధి పనులతో హారం

కని విని ఎరుగని అభివృద్ధి పనులకు శిలాఫలకాలు ఆవిష్కరణ

యస్సీ మహిళల ఆర్థిక స్వావలంబనకు ఎలక్ట్రిక్ ఆటోల పంపిణీ

నాణ్యమైన విద్యుత్ పంపిణీకి ఇండోర్ మినీ విద్యుత్ సబ్ స్టేషన్

చంద్రగిరి,జనవరి 13 మనం న్యూస్ : చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామం నారావారిపల్లికి అభివృద్ధి పనులతో హారం ఏర్పాటు చేశారు. సంక్రాంతి సంబరాల కోసం గ్రామానికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ కోసం శిలాఫలకాలను ఆవిష్కరించారు.ఎస్సీ మహిళలకు హార్టిక స్వాలంబన కల్పించడానికి ఎలక్ట్రిక్ ఆటో లను పంపిణీ చేశారు.రైతుల ఉపయోగం కోసం మరికొన్ని ప్రయోజనాల కోసం పరస్పర అంగీకార ఒప్పందాలు చేసుకున్నారు.సీఎం వెంట జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ సూక్ష్మ నీటి సాగు పథకం ద్వారా అర్హులైన రైతులకు అందరికి బిందు తుంపర సేద్య పరికరాలను మంజూరు చేయాలని జిల్లా ఏపీఎంఐపి అధికారి సతీష్ ను ఆదేశించారు. ఈ ప్రాంతంలో రైతులు విద్యుత్ సమస్యలతో బాధపడుతున్నారని తెలుసుకొని నారావారి పల్లెలో 4.27 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 33/11 కెవి ఇండోర్ సెమీ

సబ్ స్టేషన్ ఏర్పాటుకు శిలాఫలకం ఆవిష్కరించారు.త్వరితగతిన సబ్ స్టేషన్ నిర్మాణ పనులను చేపట్టి పూర్తి చేయాలని ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి సంతోష్ రావును చంద్రబాబు కోరారు.నారావారిపల్లి లోని

ప్రతి ఇంటికి సోలార్ ప్యానల్ ఏర్పాటుతో కవర్ చేయాలని తెలుపుతూ,అధికారులకు పలు సూచనలు చేశారు.

26 రోడ్లకు మహర్దశ:

జాతీయ ఉపాధి హామీ పథకం కింద నారావారి పల్లి ప్రాంతంలోని మూడు సచివాలయల పరిధిలో 3.21 కోట్ల రూపాయలతో 26 రోడ్లు అభివృద్ధి చేయటానికి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ పనులను శరవేగంతో పూర్తి చేయాలని పిడి ద్వామా శ్రీనివాస ప్రసాద్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. పనులను నిత్యం పర్యవేక్షించాలని,మంచి నాణ్యత ప్రమాణాలను పాటించాలని కోరారు.

ఆర్ట్ స్టేట్ మోడల్ స్కూల్ గా ఏ రంగంపేట ఉన్నత పాఠశాల:

నారావారి పల్లె ప్రాంత అభివృద్ధిలో భాగంగా ఎ.రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్టేట్ ఆఫ్ ఆర్ట్ కింద ఆదర్శవంతమైన పాఠశాలగా అభివృద్ధి చేయటానికి ముఖ్యమంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.శ్రీసిటీ సౌజన్యంతో 1.10 కోట్ల రూపాయలతో పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఐ ఎఫ్ పి ప్యానెల్స్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, ఎఐ రోబోటిక్ ల్యాబ్, క్రీడా సామాగ్రితో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించినవిచేపట్టనున్నట్లు వివరించారు.ఈ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకుచెన్నై ఐఐటి వారి ద్వారా బోధన చేపట్టనున్నట్లు తెలిపారు. కంప్యూటర్ విద్యను అందించనున్నారు.నారావారి పల్లి పరిధిలోని 8 అంగన్వాడి కేంద్రాల అంగన్వాడీ కార్యకర్తలకు బోధనసామర్థ్యం పెంపుదల చేయనున్నారు. ఇందుకోసం కేర్ అండ్ గ్రో సామాజిక చైతన్య ప్రతినిధుల ద్వారా తిరుపతి జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తారు.ముఖ్యమంత్రి సమక్షంలో శిశు,మహిళ సంక్షేమ శాఖ మరియు కేర్ అండ్ గ్రో పరస్పర అంగీకార ఒప్పంద పత్రాలను మార్పిడి చేసుకున్నారు.ఐదేళ్ల లోపు పిల్లలకు మంచి భవిష్యత్తును అందించే విధంగా ప్రాజెక్టుకు ఏంఓయుపై సంతకం చేశారనీ తెలుపారు.కేర్ అండ్ గ్రో ద్వారా కుప్పం నందు 480 సెంటర్లలో అంగన్వాడీ కార్యకర్తలకు సామర్థ్య పెంపుదల కార్యక్రమాలు నిర్వహిస్తూ, పిల్లల మానసిక, శారీరక, విద్యా పరమైన అంశాలలో మెరుగ్గా ఫలితాలు వచ్చేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు.

తల్లులతో సమావేశాలు నిర్వహించి వారికి అవగాహన కల్పించే ఈ కార్యక్రమం కుప్పంలో మంచి ఫలితాలు ఇస్తోందని, ఇక్కడ కూడా మంచి ఫలితాలు రావాలని అన్నారు. ఈ పరస్పర అంగీకార ఒప్పంద పత్రాలపై జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిణి జయలక్ష్మి, కేర్ అండ్ గ్రో ఫౌండర్ డాక్టర్ మేఘన సంతకాలు చేశారు.

ఈజీ మార్టుతో పరస్పరంగీకారం:

ఇంటి వద్ద నుంచే డ్వాక్రా సంఘాలగ్రామీణ మహిళలు కిరాణా షాపులు నిర్వహించుకోవడానికి వస్తువులను సరఫరా చేసి తద్వారా వారి ఆర్థిక స్థితి గతులు మార్చుకునే సౌలభ్యం కల్పించడానికి ఈజిమార్ట్ ,డిఆర్డిఎ - వెలుగు సంస్థ ల మధ్య పరస్పర అంగీకార ఒప్పందంపొ సంతకం చేసి ఎంఓయు లు మార్పిడి చేసుకున్నారు.ఇందులో డిఆర్డిఏ వెలుగు పీడీ శోభన్ బాబు ఈజీమార్ట్ ఫౌండర్ అండ్ సీఈఓ వెంకట్ నల్లపాటి సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా నాణ్యమైన నిత్యవసర సరుకులు సరసమైన ధరలకు అందించనున్నారు. రాబోవు రోజులలో గ్రామీణ వాసులకు కావలసిన మందులు ఎలక్ట్రానిక్ పరికరాలు కూడా సరఫరా చేయటానికి ఈజీ మార్ట్ ద్వారా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

నారా వారి పల్లి సమీపంలోని 5 గ్రామాల 200 మంది మామిడి రైతులతో ఎఫ్ పి ఓ ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ పత్రాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా వారికి అందజేయడం జరిగింది. ప్రభుత్వ స్కీంల వినియోగంతో ఇన్ఫ్రాస్ట్రక్చర్, మార్కెటింగ్ అనుసంధానంతో బిగ్ బాస్కెట్, రిలయన్స్, ప్రాసెసింగ్ యూనిట్లకు నేరుగా మార్కెటింగ్ చేసుకోవడం వలన మధ్యవర్తులు లేకుండా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసుకుని ప్రైమరీ ప్యాకింగ్ అండ్ గ్రేడింగ్ చేసుకుని నేరుగా వారు అమ్ముకునేందుకు ఈ ఎఫ్పీఓ ద్వారా అవకాశాలను అందిపుచ్చుకోవాలని సిఎం తెలిపారు.ఇది సక్రమంగా అమలు జరిగేటట్లు చూడాలని ఎస్ పి ఓ లు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డిని ఆదేశించారు.

ఎస్సీ మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోల పంపిణీ:

ఎస్సీ డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రధానమంత్రి అనుచిత్ జాతి అభ్యుదయ పథకం ద్వారా డి ఆర్ డి ఏ - వెలుగు మరియు ఎస్సీ కార్పొరేషన్ లు కలిసి నారావారిపల్లి, చిన్న రామాపురం గ్రామాలలో మహిళలకు 3.5 లక్షల రూపాయల విలువచేసే15 ఎలక్ట్రిక్ ఆటోలు అందించారు. ఇందులో 50%

ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రిక్ ఆటోల ద్వారా నెలకు 12,000 రూపాయల పెట్రోల్ ఖర్చులు తగ్గడమే కాకుండా పర్యావరణ హితంగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జెసి శుభం బన్సాల్,జిల్లా పంచాయతీ అధికారిణి, నారావారి పల్లి ప్రత్యేక అధికారి సుశీల దేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దుర్ఘటనలలో రాజకీయ పార్టీలు అదుపు తప్పితే వేటు తప్పదు

హెచ్చరించిన హైకోర్టు న్యాయవాది జగదీష్

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం.. తిరుమల శ్రీవారి దర్శన టికెట్ల కోసం , ప్రత్యేక క్యూ లైన్ల తొక్కిసలాటలో మృతి చెందిన ఆరుగురితో పాటు గాయాలపాలైన రోగులను పరామర్శిస్తామని ప్రభుత్వాసుపత్రుల వద్దకు.. వైసిపి ప్రధాన నేత మాజీ సీఎం పేరుతో నినాదాలు చేసుకుంటూ... హాస్పిటల్ యొక్క ప్రశాంతతకు భంగం కలిగించిన విషయంపై ప్రభుత్వాలు స్పందించి .. ఇకపై ఇలాంటి ప్రక్రియలకు పాల్పడడం , ప్రేరేపించడం .. లాంటివి జరగకుండా సంబంధిత ఫ్యాన్ పార్టీ ఫ్యాన్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని.. హైకోర్టు న్యాయవాది దొడ్డల జగదీష్ డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో సోమవారం జగదీష్ మాట్లాడుతూ.. తాను మొదటిసారిగా మీడియా ముందు మాట్లాడుతున్నానని తెలియజేశారు. వైకుంఠ ఏకాదశి దర్శన టోకెన్లు కోసం , తొక్కిసలాటలో చనిపోయిన మృతులకు టీటీడీ అన్ని రకాలుగా న్యాయం చేస్తున్నదని కొనియాడారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు నరసింహ యాదవ్ , లోకనాథం , కిరణ్ , యోగి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కళావేదిక చే ప్రెస్ క్లబ్లో జాతీయ అవార్డులు

జర్నలిస్టుల నడుమ జర్నలిస్ట్ అందించడం విశేషం

జర్నలిస్టుగా పయనం సాగిస్తూ.. ప్రజా కళావేదిక ను స్థాపించి.. కవిగా , రచయితగా , సినీ నటుడిగా అన్ని కళలలో ప్రావీణ్యం పొంది.. సమాజంలోని సేవా తత్పరులకు వారి సేవలు సమాజానికి ఆదర్శంగా ఉండాలని కోరిన ఆదర్శప్రాయుడు.. విలేకరి అరవ జయపాల్ తిరుపతి ప్రెస్క్లబ్లో ప్రజా కళావేదిక తరపున అవార్డులను అందించారు. ఇప్పటికే ఆరు కార్యక్రమాలను జరిపి ఎందరో మహానుభావులను సన్మానించి... ఎప్పటికైనా సేవకు సత్కారం ఉంటుందని నిరూపించారు. మొదటగా ఎస్వీ మెడికల్ కాలేజ్ సర్జరీ విభాగం ప్రొఫెసర్ , ఆసుపత్రి వైద్యులు..డాక్టర్ రోజారమణికి మదర్ తెరిసా జాతీయ అవార్డు ను అందించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయుడు గా ప్రముఖ కవి సురేంద్ర రోడ్డకు శిశిర%శీ% సినిమాకు పాట రాసినందుకు సిరివెన్నెల జాతీయ పురస్కారాన్ని అందించారు. అలాగే రాయలసీమ ప్రజా సమాఖ్య అధ్యక్షుడు సామాజిక కార్యకర్త అయిన టీచర్ గోర్తి వెంకటస్వామి నాయుడుకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ పురస్కారాన్ని అందించడం విశేషం .. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరి సర్వోత్తమ నాయుడు వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

గోకులం షెడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో

ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ ముని రత్నం

కుప్పం జనవరి 13 మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించి కంగుంది పంచాయతీ లో సంక్రాంతి భోగి సందర్భంగా మాన్యశ్రీ నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో తులసి నాయుడు నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్డు ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ఆంధ్ర రాష్ట్ర రవాణా సంస్థ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం ఈ కార్యక్రమంలో కంగుంది పంచాయతీ సర్పంచ్ సంపూర్ణ ధనశేఖర్ , వైస్ సర్పంచ్ వసంత తిరుపతి, యూనిట్ ఇంచార్జ్ దివాకర్ , పార్టీ అధ్యక్షుడు షరీఫ్ ,బూత్ ఇంచార్జి రాజేంద్ర, ముని చంద్ర ,వి సి.మంజునాథ్, ఆర్మగం, ప్రకాష్ ,వెంకటేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కుప్పం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.డి దొర స్వామి నాయుడు 25వ వర్ధంతి కార్యక్రమం

కుప్పం జనవరి 13 మనం న్యూస్: కుప్పం మాజీ శాసనసభ్యులు రెస్కో వ్యవస్థాపక ఛైర్మన్ బి.ఆర్ దొరస్వామి నాయుడు గారి 25వ సంవత్సర వర్ధంతి సందర్భంగా మంగళవారం ఉదయం 10 గంటలకు కుప్పం ఆర్.టి.సీ బస్ స్టాండు ఆవరణలో దివంగత నేతకు నివాళులర్పించే కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది, కావున ఈ కార్యక్రమానికి బి.ఆర్.డి గారి అభిమానులు, శ్రేయోభిలాషులు,రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొనలిసిందిగా బి ఆర్ డి సురేష్ కోరుతున్నారు

సీఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లి, జనవరి 13, మనం న్యూస్ : మదనపల్లె లో సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులకు రూ.20 లక్షల చెక్కులు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. సోమవారం ఉదయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 20 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ఎంతోమంది పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులైన చంద్ర, తులశమ్మ, నసీబ్ జాన్?నర్సింహులు నాయుడు, జబ్బార్, గోవిందయ్య, లలిత లకు చెక్కులను పంపిణీ చేశారు.

చొక్కామడుగు లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..

టోర్నమెంట్ ప్రారంభించిన ,వెంకటేష్ చిరంజీవి ,వెంకటేష్ ,రూపేష్

ఎస్ఆర్ పురం జనవరి 13 (మనం న్యూస్) ఎస్ఆర్ పురం మండలం చొక్కా మడుగు క్రికెట్ ప్రీమియర్ లీగ్ సోమవారం ఉదయం ప్రారంభించి.. ఈ టోర్నమెంట్ ఆర్గనైజర్ రూపేష్ మాట్లాడుతు.. మానసిక ఉల్లాసం కోసం క్రీడలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ టోర్నమెంట్ ఆర్గనైజర్లు చిరంజీవి వెంకటేష్, మాట్లాడుతూ గ్రామీణ క్రీడాల్లో ఎక్కువ ప్రోత్సాహం కల్పించాలని తెలిపారు.... ఈ కార్యక్రమంలో దివాకర్, జబ, నవీన్ అరవింద్ ,బన్నీ సురేష్ పవన్ బాబి బాలాజీ ,ఉదయ్ ,అజిత్ ,జ్యోతి బాబు మునస్వామి, లక్ష్మీపతి, దివాకర్, నితీష్, మదన్ ,అర్జున్, కన్నాయెరం తదితరులు పాల్గొన్నారు...

నరువి ఆసుపత్రిలో సంక్రాంతి సంబరాలు

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న డాక్టర్ జీవి సంపత్

వేలూరు జనవరి 13 మనం న్యూస్ : వేలూరులోని నరువి ఆసుపత్రిలో సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా జరుపుకున్నారు. కుల మతాలకు అతీతంగా పురుషులు, మహిళలు వయో పరిమితి తేడాలు లేకుండా పాల్గొని ఉత్సాహంగా జరుపుకున్నారు. 'సమైక్యత, సమానత' లకు మారుపేరైన సంక్రాంతి పండుగతో పాటు, పంటల కాలం కావడంతో రైతులకు అభినందనల కార్యక్రమాలను వేలూరులోని నరువి ఆసుపత్రిలో సోమవారం (13.01.2024) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను నరువి ఆసుపత్రి ఛైర్మెన్, అనితా సంపత్ వైస్ ఛైర్ పర్సన్ ప్రారంభించారు. ఇందులో భాగంగా మట్టి కుండలతో పొంగల్ తయారు చేయడంతో పాటు సంగీత, జానపద క్రీడలను నిర్వహించారు. ఇందులో సిలంబాట్టం (సంప్రదాయమైన కర్రసాము), ఉయిరిడత్తల్ (సంప్రదాయ డప్పులను వాయించడం), రోప్ క్రీడలు, చెరకు ముక్కల పంపిణీ లాంటివి తమిళనాడులోని ఇళ్లలో సమగ్రంగా జరుపుకునే పండుగను నిర్వహించారు. డాక్టర్లు, నర్సులు ఉత్సాహంగా పాల్గొన్న క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన డాక్టర్ సంపత్ మాట్లాడుతూ తమిళ ప్రజలు సంక్రాంతి అత్యంత ప్రధానమైన పండుగగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ పండుగ ప్రజలను కుల మతాలకు అతీతంగా సమైక్యత చేస్తుందని, ఈ సందర్భంగా అందరికి తన హృదయ పూర్వక శుభాకాంక్షలను వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ కుటుంబాలను కలుపుతుందని, అనేక మంది తమ స్వగ్రామాలకు చేరుకుని, సమయాన్ని గడిపే పండుగని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ జాకబ్ పాల్, జనరల్ మేనేజర్ నితిన్ సంపత్, అభిరామి సంపత్ పాల్గొన్నారు.

అధిక బరువు తగ్గి స్లిమ్ గా కన్పించాలా..!!

ఇష్టమొచ్చినట్లు తింటే లావై పోతారు

జంక్ ఫుడ్స్ వద్దు ఫాస్ట్ ఫుడ్స్ తో అనారోగ్యం

క్యాలరీలతో బరువు నియంత్రణ

కురబలకోట: జీవితం ఎంతో విలువైనది. శరీరం శక్తి కేంద్రం. ఆరోగ్యం దానికి ఇందనం. ఎన్నాళ్లు బతకాలన్నది శరీరక ఆరోగ్యం, మానసిక పరిస్థితులు, అలవాట్లుతో పాటు తీసుకునే ఆహారంపై ఆధారపడి ఉంటుంది. అవసరానికి మించి తినడం వల్ల కొలస్ట్రాల్ పేరుకుపోయి బరువు పెరుగుతారు. జీవనశైలిలో మార్పులు, మానసిక వత్తిడి, జన్యుపరమైన లోపాలు, ఆహారంలో అధిక క్యాలరీలు, వ్యాయామం చేయకపోవడం ఒకే చోట ఎక్కువ సేపు కూర్చోవడం తదితర కారణాల వల్ల బరువు (ఒబేసిటీ) పెరుగుతున్నారని నిపుణులు చెబుతున్నారు. ఎత్తుకు తగ్గ బరువు ఉండడం లేదు. పలితంగా ఆనారోగ్యం పలకరిస్తోంది. ఉబకాయ భాధితులు రోజురోజుకు పెరుగుతున్నారు. ప్రపంచ జనాభాలో 38 శాతం మంది అధిక బరువుతో బాదపడుతున్నట్లు వరల్డ్ ఒబేసిటీ ఫెడరేషన్ రీపోర్టు వెల్లడిస్తోంది. 2035 నాటికి 51 శాతం మంది ఒబేసిటీ బారిన పడే అవకాశం ఉందని కూడా హెచ్చరిస్తున్నారు. అందుకే అలెర్ట్ గా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా అధిక బరువు బీపీ, షుగర్, కీళ్లు, కాళ్ల నొప్పులు, అలసట, ఆయాసం, థైరాయిడ్, క్యాన్సర్, గుండె జబ్బులతో పాటు వివిధ రోగాలకు దారితీస్తోంది. మసాలా ఫుడ్స్ తగ్గించాలి. పాస్ట్ ఫుడ్స్, ప్రాసెస్ ఫుడ్స్. జంక్ ఫుడ్స్, ప్యాకేజ్ ఫుడ్స్ నియంత్రణలో ఉంచాలి. కాఫీ, టీలను తగ్గించాలని నిపుణుల సలహా. తీపి, ఉప్పు పదార్థాలను తగ్గించాలి. ప్రత్యామ్నాయంగా ఆకు కూరలు కాయగూరలతో పాటు పండ్లు, సప్లిమెంట్స్, న్యూట్రిషన్ తీసుకోవచ్చు. క్యాలరీలను పాటించాలి. సమతుల ఆహారం (న్యూట్రిషన్) తీసుకోవడంతో పాటు తగినన్ని నీళ్లు తీసుకోవాలి. రాత్రి భోజనం (డిన్నర్) త్వరగా ముగించాలి. వ్యాయామం అవసరం. ఏడుగంటల నిద్ర ఔషధంగా పనిచేస్తుంది. బరువు తగ్గి అనేక సమస్యల నుండి బయట పడవచ్చు. స్లిమ్ గా స్టైల్ గా నాజూగ్గా న్యూలుక్ తో కన్పించవచ్చు. ముఖ్యంగా బరువు తగ్గితే వయస్సును కూడా రివర్స్ చేసుకోవచ్చు. ఆయుష్షును పెంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అధిక బరువు తగ్గి స్లిమ్ గా నాజూగా ఫిట్ గా యవ్వనంగా కన్పించాలంటే నిపుణులు, వెల్నెస్ కోచ్ సూచనలు, సలహాలు పాటిస్తే ఈజీగా బరువు బాధను తగ్గించుకోవచ్చు

మిస్టర్ ఇండియా గా మహేష్ శర్మ మిస్ ఉమెన్ గా పింకీ

మిస్టర్ ఇండియా జూనియర్ నేషనల్ బాడీ బిల్డింగ్ మరియు మెన్ ఫిజిక్ ఛాంపియన్షిప్



ఏషియన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ 2025 లో మిస్టర్ ఇండియా గా మహేష్ శర్మ , మిస్ ఉమెన్ గా పింకీ గెలుపొందారని జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నుంచి సోమవారం వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ పట్నం నందు లేక్ యు గార్డెన్స్ లో జరుగుతున్న మిస్టర్ ఇండియా జూనియర్ నేషనల్ బాడీ బిల్డింగ్ మరియు మెన్ ఫిజిక్ ఛాంపియన్షిప్ 2025 ఈరోజు తో13/1/2025 ముగిసింది. ఈ పోటీలకు అనూహ్య స్పందన రావడంతో అన్ని రాష్ట్రాల నుండి వందల సంఖ్యలో క్రీడాకారులు పోటా పోటీగా పాల్గొన్నారు. ఈ పోటీలలో మిస్టరీ ఇండియా 2025 గా మధ్యప్రదేశ్ కి చెందిన మహేష్ శర్మ టైటిల్ గెల్చుకున్నారు మహిళల విభాగంలో మధ్యప్రదేశ్ కి చెందిన పింకీ మిస్ ఉమెన్ గా గెలుపొందారు. అలాగే ఆంధ్రప్రదేశ్, తిరుపతి జిల్లాకు చెందిన టి వెంకటేష్ 65 కేజీలు విభాగంలో సిల్వర్, 65 కేజీలు విభాగంలో జి లీల సాగర్ సిల్వర్ మెడల్ సాధించారు. మరియు 65 కేజీలు విభాగంలో టీ ఆదినారాయణ ఐదవ స్థానం గెలుపొందారు. వీరు ఫిబ్రవరి 20 నుంచి 25 వరకు మస్కట్ దేశంలో మస్కట్ ప్రభుత్వ నిర్వహించే ఏషియన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ 2025 లో పాల్గొనానున్నారని జాతీయ అధ్యక్షులు ఎలమంచిలి ప్రవీణ్ తెలిపారు. అలాగే కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్ నందు సీనియర్ మిస్టర్ ఇండియా 2025 ఛాంపియన్షిప్ జరగనున్నదని తెలిపారు . ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్, చైర్మన్ మోహన్ సింగ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి జీవీ బాబు, దీపేంద్ర సింగ్ సోలంకి, రితీష్ వీరినాథ్, ఇంటర్నేషనల్ జడ్జ్ షకీల్ (మస్కట్ దేశం) ఎస్ వి శివప్రసాద్ ఏ భాస్కర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

సంక్రాంతి సంబరాలు ప్రతి ఇంటా వైభవంగా జరగాలి

మదనపల్లె నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్

మదనపల్లి, జనవరి 13, మనం న్యూస్: భారతీయ సంస్కృతి, సాంప్రదాయలకు ప్రతీకగా వెలసిల్లుతున్న ఏడాది తొలి పండుగ సంక్రాంతి... ఈ సంక్రాంతి పండుగ ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆకాంక్షించారు. తెలుగు వారి సంప్రదాయాలను యువత అందుకుని నూతన ఉత్సాహముతో పండుగ జరుపుకోవాలని, ఈ ఏడాదిలో వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించి రైతులు సిరి సంపదలతో వెలసిల్లాలని ఆయన మనసారా ఆశిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి అంటేనే అచ్చ తెలుగు పండుగని.. గ్రామానికి నూతన శోభను తెచ్చే పర్వదినమని.. మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే రోజని ఆయన అన్నారు. పల్లెల పండుగ, రైతుల పండుగ, మన పాడిపంటల పండుగ, ప్రజలు తమ స్వగ్రామాలకు వెళ్లి, తమ కుటుంబ, సాంస్కృతిక మూలాలకు విలువఇచ్చే పెద్ద పండుగని అభివర్ణించారు. భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్లు, పైరుపచ్చల కళకళలు, రైతు లోగిళ్లలో ధాన్యం రాశులు, పిండి వంటల ఘుమఘుమలు, బంధుమిత్రుల సందళ్లతో కనువిందు చేసే మనందరి పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు.

సాంప్రదాయంగా వస్తున్న భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ విశిష్టత నేటి తరం వారికి తెలిసే విధంగా పెద్దలు పండుగ నిర్వహించడం మన పండుగలు తరతరాలు వర్ధిల్లేందుకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. మదనపల్లె నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యుత్ చార్జీలను రద్దు చేయకపోతే కూటమి ప్రభుత్వం ప్రజా ఆగ్రహంలో కొట్టుకుపోకతప్పదు

సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు హెచ్చరిక

భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు దగ్ధం

మదనపల్లి జనవరి 13 మనం న్యూస్పెంచిన విద్యుత్ చార్జీలను రద్దు చేయాలని లేకపోతే బోగి మంటల్లో బిల్లులు కాలి పోయినట్టు, కూటమి ప్రభుత్వం ప్రజా ఆగ్రహంలో కొట్టుకుపోకతప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు హెచ్చరించారు. ట్రూ ఆప్ చార్జీలను, పెంచిన కరెంట్ చార్జీలను రద్దు చేయాలని "స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని" అదానితో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని సోమవారం అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలో భోగి మంటల్లో విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. అడ్డగోలుగా వివిధ రకాల విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ఈ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు మాట్లాడుతూ ట్రూ ఆఫ్ చార్జీలను 2022, 23, 24 సంవత్సరాలకు సంబంధించి అదనపు భారాన్ని బిల్లులకు జమ చేయడం సరైనది కాదని మండిపడ్డారు. దీంతో సామాన్యుడు బిల్లులు కట్టలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమన్న చెప్పిన చంద్రబాబు నేడు చేస్తున్న పని ఏంటని ప్రశ్నించారు. అదేవిధంగా ఆదానితో ఒప్పందం పెట్టుకుని ఒక వైపున రైతులకు వివిధ వ్యాపార సంస్థలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేస్తుండటం తప్పు పట్టారు. విద్యుత్ భారాలతో రైతులపై మరింత భారం పడుతుందని అన్నారు. రాష్ట్ర మొత్తం మీద 16 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భారాలను ప్రజల మీద మోపిందని ఆగ్రహించారు. ఇటువంటి విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీయూసీ నాయకులు కృష్ణమూర్తి, సిపిఎం నాయకులు నాగరాజు, ప్రభాకర్, మల్లిఖార్జున, రమణ, వెంకటేష్, సహదేవ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ ర్ టీ ఐ జాయింట్ సెక్రటరీ గా అజయ్ ప్రసన్న కుమార్

తిరుపతి జనవరి 13 మనం న్యూస్ : బాధ్యతాయుత సమాజం కోసం ఫోరం ఫర్ ఆర్టిఐ జాయింట్ సెక్రటరీ అజయ్ ప్రసన్న కుమార్ ను నేషనల్ ప్రెసిడెంట్ పి.చంద్రమోహన్ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు . గత కొన్ని స%శీ%వత్సరాలుగా తెలుగు రాష్ట్రాలలో అవినీతి రహిత సమాజం అనే ఆశయంతో నిజాయితీ గా పని చేస్తున్న మంచి సంస్థ గా గుర్తింపు తెచ్చుకున్న ఎఫ్ ర్ టీ ఐ యొక్క

నేషనల్ కమిటీ తరపున పత్రిక ముఖంగా, నేషనల్ ప్రెసిడెంట్ పి.చంద్రమోహన్ సూచనల మేరకు,నేషనల్ జాయింట్ సెక్రెటరీ కె.అజయ్ ప్రసన్న కుమార్ ముందుగా ఈ నూతన సంవత్సరంలో నిజాయితీగా, ధైర్యంగా, తమ వార్తలు ప్రజలకు చేరవేస్తున్న డిజిటల్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి, పాత్రికేయ సోదరులకు, మిత్రులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు అందరికీ కూడా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో మాదిరే, నీతి, నిజాయితీ, నిబద్ధత తో ఎఫ్ ర్ టీ ఐ సంస్థ అన్ని శాఖల నాయకత్వాలు,సభ్యులు అందరూ మన దేశ ప్రధాని, రాష్ట్ర సిఎం ,డిప్యూటీ సిఎం , హోంశాఖామాత్యులు ప్రస్తుతం మంచి పరిపాలన అందిస్తూ వున్నారు. కాబట్టి,వారు దిశా, నిర్దేశంను కూడా పాటిస్తూ,రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అవినీతికి, అసాంఘిక కార్యకలాపాలకు వ్యతిరేకంగాను మరియు సమాజం పట్ల బాధ్యతాయుతంగా వుంటూ, అన్ని గవర్నమెంట్ శాఖలతో అనుసంధానంగా వుంటూ, ఎఫ్ ర్ టీ ఐ సంస్థ నాయకత్వాలు, మెంబెర్స్అందరూ సామాన్య ప్రజలకు, అధికారులు నుంచి ఆర్టీఐ యాక్ట్ ద్వారా సమాచారాన్ని పొందే అవేర్నెస్ కల్పిస్తూ, వారికి లీగల్ గా న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. ఫోరమ్ ఫార్ ఆర్టీఐ సంస్థ లోని అందరూ కూడా సంస్థ అభివృద్ధికి ఇంకా కృషి చేయాలన్నారు. ఎఫ్ ర్ టీ ఐ సంస్థ లోని అందరూ ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా, భారత దేశ%శీ% అంతటా మంచి సమాజం నిర్మాణ కోసం తమ వంతు కృషి చేస్తారనే నమ్మకాన్ని వ్యక్తపరచడం జరిగి%శీ%ది.ఈ సందర్భంగా నేషనల్ శాఖ నుంచి అజయ్ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, ఎఫ్ ర్ టీ ఐ సంస్థ లోని జాతీయ స్థాయి శాఖ నుంచి, ఆక్టివ్ సభ్యులు వరకూ, ఎలాంటి అవినీతి,అక్రమాలను ప్రోత్సహించదు. ఎఫ్ ర్ టీ ఐ సంస్థ పేరు చెప్పుకుని, సంస్థలోని ఎవరైనా,అవినీతి, అక్రమ కార్యక్రమాలు చేస్తే అటువంటి వారి పట్ల ఎఫ్ ర్ టీ ఐ సంస్థ ,జాతీయ కేంద్రం అమరావతి నుంచి క్రమశిక్షణ చర్యలు తీసుకోవటానికి వెనుకాడదు. ఎఫ్ ర్ టీ ఐ సంస్థ లో అలాంటి ఆరోపణలు ఎవరి మీద ఐనా నిర్దిష్ట సాక్ష్యాలతో నిరూపణ ఐతే, పోలీసు శాఖ వారు,వారి మీద ఎలాంటి చర్యలు ఐనా తీసుకోవచ్చని పత్రికా ముఖంగా, సోషల్ మీడియా పరంగా స్పష్టంగా తెలియ చేశారు.

అక్రమ మద్యం కలిగి ఉన్న విక్రేతలకు రిమాండ్

పుంగనూరు జనవరి 13 మనం న్యూస్ : అక్రమంగా మద్యం కలిగి ఉన్న వ్యక్తులను రిమాండ్కు తరలించినట్లు పుంగనూరు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి తెలిపారు ఆయన కథనం మేరకు... జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమల మండలం చింపిరెడ్డిపల్లి బస్టాప్ వద్ద దాడులు నిర్వహించగా అదే గ్రామానికి చెందిన ప్రవీణ్ ను అదుపులోకి తీసుకొని అతని నుంచి పది లీటర్ల నాటు సారాను సీజ్ చేయగా పెద్దపంజాణి మండలం రాజు పల్లి గ్రామ వద్ద జరిగిన దాడుల్లో చౌడేపల్లి మండలం పెద్ద గొర్నికుంటకు చెందిన రమణ ను అదుపులోకి తీసుకొని అతని నుంచి 96 టిప్స్ 90 ఎం.ఎల్ అమృత్ సిల్వర్ కర్ణాటక మధ్యాన్ని సీట్ చేసి ఇద్దరినీ న్యాయస్థానంలో హాజరుపరచగా న్యాయమూర్తి వారిని రిమాండ్ కు ఆదేశించినట్లు సిఐ సురేష్ రెడ్డి తెలిపారు.దాడుల్లో ఎక్సైజ్ వేణుగోపాల్ రెడ్డి,హెడ్ కానిస్టేబుళ్లు సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, కానిస్టేబుల్ సురేంద్రబాబు కిషోర్ వినోద్ శ్వేత మమత రాజేశ్వరి పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా కార్యనిర్వాహణ కార్యదర్శిగా.. విజయబాబు

ఎస్ఆర్ పురం జనవరి 13 (మనం న్యూస్) చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శిగా ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్, పుత్తూరు మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్, జిల్లా కాపు సంఘ అధ్యక్షులు విజయబాబు (మిల్లు బాబు)ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ..నాపై నమ్మకంతో జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి పదవి ఎంపికకు కృషిచేసిన మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి, చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి విజయానంద రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఆర్ పురం మండలం వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి కృషిచేసి, గ్రామస్థాయిలో పార్టీను బలపరస్తానని తెలిపార్లు.

కోడి గిత్తలకు ఉషారు యువకులకు బేజారు

వెదురుకుప్పం. మనం న్యూస్ జనవరి 13 మండలం పరిధిలోని మొండి వెంగణంపల్లి లో గ్రామస్తులు సంక్రాంతి సందర్భంగా ముందస్తుగా సోమవారం పశువుల పండుగను వైభవంగా నిర్వహించారు. ఉదయం చుట్టుపక్క గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఎద్దుల యజమానులు తమతమ ఎద్దుతో మొండి వెంగణంపల్లి కు చేరారు. అధిక సంఖ్యలో పశువులు రావడంతో గ్రామంలోసందడి నెలకొంది. మధ్యాహ్నం గ్రామ నడివీధిలో అల్లిని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ఈ పండుగలో ఎద్దులు దుమ్ము రేపుతూయువకుల మధ్యలో వెళుతుంటే యువకులు కాలు దువ్వి ఎలాగైనా ఆ పశువులను పట్టేందుకు ప్రయత్నించిన యువకులు విఫలమయ్యారు. ఎద్దులకు.. యువకులుకు మధ్య పోటీ హెూరా హెూరీగా జరిగింది. మిద్దెలపైన, చెట్లుపైన, ప్రహరీ గోడల పైన, పొలాల వెంట ఎక్కడ చూసినా గ్రామం జనంతో నిండిపోయింది. సుధూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పండుగను విజయవంతం చేశారు. పశువుల పండుగలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసిన గ్రామస్తులకు యువకులు కృతజ్ఞతలు తెలిపారు.

తిరుమల ఘాట్ రోడ్ లో బస్సు ప్రమాదం

10 మంది భక్తులకు గాయాలు

తిరుమల,జనవరి13,మనం న్యూస్: తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్డు లో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. సోమవారం మధ్యాహ్నం తిరుమల కి వెళ్తున్న ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పిట్టగోడను ఢీకొటింది. ఈ ఘటనలో పది మంది భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి.

అయితే గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించే క్రమంలో ట్రాఫిక్ జామ్ సమస్య అడ్డంకిగా మారి జాప్యం చోటు చేసుకుంది.ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు రోడ్డుకి అడ్డంగా నిలిచిపోవడంతో కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొన్నారు.

సంఘటన స్థలానికి చేరుకున్న టిటిడి విజిలెన్స్ సిబ్బంది మరియు పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరించి. గాయపడిన భక్తులను చికిత్స నిమిత్తం తిరుమలలోని అశ్విని ఆసుపత్రికి తరలించారు.

రెండు బస్సులు ఢీ .. 20 మందికి గాయాలు.

చంద్రగిరి, జనవరి 13 మనం న్యూస్ :తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం రంగంపేట సమీపంలోని కళ్యాణీ డ్యాం వద్ద రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొనడంతో దాదాపు 20 మంది ప్రయాణికులకు గాయాలైన సంఘటన ఈరోజు జరిగింది.

తిరుపతి నుంచి పీలేరుకు వెళుతున్న ఆర్టీసీ బస్సు, మదనపల్లినుంచి తిరుపతికి వస్తున్న మరో ఆర్టిసి బస్సు కళ్యాణి డాం మలుపు వద్ద ఢీకొన్నాయి. దీంతో ఓ డ్రైవర్ కు తీవ్ర గాయాలు కాగా, 20 మంది ప్రయాణికుకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 అంబులెన్సుల ద్వారా చికిత్స నిమిత్తం తిరుపతి రూయా ఆసుపత్రికి పోలీసులు తరలించారు. సంఘటన స్థలంలో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు కొంత ఇబ్బంది పడ్డారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని క్షతగాత్రులకు సహాయక చర్యలు చేసి, ట్రాఫిక్ క్లియర్ చేశారు. చంద్రగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆనంద నిలయంలోని వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేసిన అనంత చారిటబుల్ ట్రస్ట్

మదనపల్లి,డిసెంబర్ 13, మనం న్యూస్.: మదనపల్లి పట్టణంలోని రాత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆనంద నిలయంలోని వృద్ధులకు మరియు సిబ్బందికి సంక్రాంతి పండుగ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్,ట్రస్టు సభ్యులు ఎం. శ్రీకాంత్ సి.మునిరత్నం, చంద్ర సోమవారం మధ్యాహ్నం ఆనందలయం లో మరియు సిబ్బందికి చీరలు పంచలు టవల్ లు సుమారు 25 మందికి పంపిణీ చేసిన అనంతరం అన్నారు తన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో ధాత్రి ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ స్వాతి చక్రపాణి, కోఆర్డినేటర్ శంకరయ్య, అఖిల , ధాత్రి ఆనంద నిలయంలోని వృద్ధులు పాల్గొన్నారు.

శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న
మువ్వా చంద్రశేఖర్ ఐపీఎస్ ప్రీతి సేలిహాలు దంపతులు

బుచ్చిరెడ్డిపాలెం ,జనవరి 13,మనం న్యూస్: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో ప్రసిద్ధి చెందిన ప్రముఖ పుణ్యక్షేత్రంగా భాసిల్లుతున్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానానికి విచ్చేసిన మువ్వా చంద్రశేఖర్ ఐపీఎస్ ధర్మపత్ని ప్రీతి సేలిహాలు బెంగళూరు వారు శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. శ్రీ కామాక్షితాయి ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి అతిథులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం అతిథులు ఆలయ ప్రదక్షిణం చేసి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అతిథిలు గోత్రనామములతో శ్రీ మల్లికార్జున స్వామి వారికి సహస్రనామార్చన పూజ, శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ఖడ్గమాల పూజ శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అష్టోత్తరశతనామార్చన పూజలు నిర్వహించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి అతిథులను శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదములు అందచేశారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు.

కమిషనర్... కార్మికుడైన వేళ

బుచ్చిరెడ్డిపాలెం, జనవరి 13,మనం న్యూస్: బుచ్చి నగరపంచాయితీ పరిధిలో కమిషనర్ బోగి పండుగ రోజు పారిశుద్ధ్య నిర్వహణ పై సుడిగాలి పర్యటన చేపట్టారు ప్రజలకు నాయకులకు బోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ తానే స్వయంగా ట్రాక్టర్ నడిపి కార్మికుడైయ్యారు.గతంలో కూడా కార్మికులకు ఉత్సాహం నింపేలా చిపిరి పట్టారు,నేడు ట్రాక్టర్ పట్టడం గమనార్హం.